www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -110 ఆదివారం 30 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ కన్నుమూత



**కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డీఎస్**

**హైదరాబాద్‌లో శనివారంతెల్లవారుజామున తన నివాసంలో గుండెపోటుతో మృతి**

**తండ్రి ఎప్పటికీ తనతోనే తనలోనే ఉంటారంటూ కుమారుడు అర్వింద్ కన్నీటి పర్యంతం**

కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున 3 గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

నిజామాబాద్ జిల్లాకు చెందిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా సేవలందించారు. రాష్ట్ర విభజన తరువాత 2015లో బీఆర్ఎస్‌లో చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ తరువాత మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. డీఎస్‌కు ఇద్దరు కుమారులు కాగా, పెద్ద కుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. ఇక చిన్న కుమారుడు అర్వింద్ ప్రస్తుతం బీజేపీ తరపున నిజామాబాద్ ఎంపీగా ఉన్నారు. డీఎస్ 1948 సెప్టెంబర్ 27న జన్మించారు. హైదరాబాదులోని నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన ఆయన 1989లో కాంగ్రెస్ తరపున నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లోనూ విజయం సాధించారు. 1989-94 మధ్య కాలంలో గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రిగా, 2004-08 మధ్య కాలంలో ఉన్నతవిద్య, అర్బన్, లాండ్ సీలింగ్ శాఖల మంత్రిగా ఉన్నారు. 2004, 2009 ఎన్నికల సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. 2004 నాటి టీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తులో క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు వైఎస్‌తో కలిసి కృషి చేశారు. మిగతాది 2లో...

## ఒక అంశంపై విచారిస్తే అందరినీ విచారించాలి

**జస్టిస్ నర్సింహారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లేఖ**

**నిబంధనలకు లోబడి ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసినట్లు వెల్లడి**

**తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడిందని వెల్లడి**

**ఒక అంశంపై విచారిస్తే అందరినీ విచారించాలన్న జగదీశ్ రెడ్డి**



## నీట్ ఎత్తేయండి..

**ప్రధాని మోదీ, 8 మంది సీఎంలకు స్టాలిన్ లేఖ**



2లో.

# హెరిటేజ్ సిటీగా వరంగల్





- వరంగల్ నగర అభివృద్ధిపై
- ముఖ్యమంత్రి సమీక్ష
- హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దడానికి
- ప్రణాళిక రూపొందించాలని సూచన
- ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్
- పార్క్‌ను అనుసంధానించాలన్న సీఎం

**వరంగల్ జూన్ 29 ప్రజావినికిడి:** కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి, సాయంపేట ఊకలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కును సందర్శించారు. టెక్స్ టైల్స్ పార్కుల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. 1200 నుంచి 1400 వరకు భూ నిర్వాసితులు ఉన్నారని, నిర్వాసిత పునరవాస ప్రాంతాలను కలిపి ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ పంచాయతీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

మిగతా 2లో.

# ఛాంపియన్ టీమిండియా





**భారత్‌దే టీ20 ప్రపంచకప్**

**ఉత్కంఠభరిత ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విజయం**

**మెరిసిన కోహ్లి, అక్షర్, హార్దిక్, బుమ్రా, అర్ష్‌దీప్**

# అంజన్నను సన్నిధిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**ప్రస్తుతం వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న పవన్**

**ఆలయం వద్ద స్వాగతం పలికిన అధికారులు**

**ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేనాని**



**జగిత్యాలజూన్ 29 ప్రజావినికిడి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రానికి విచ్చేశారు. ఈ ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరిన పవన్ కల్యాణ్ మధ్యాహ్నం కొండగట్టు చేరుకున్నారు. ఆలయ వర్గాలు పవన్ కు సంప్రదాయరీతిలో స్వాగతం పలికాయి. అనంతరం, పవన్ ఇక్కడి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మొక్కులు చెల్లించుకున్నారు.

జనసేనాని పవన్ కల్యాణ్ ప్రస్తుతం వారాహి అమ్మవారి దీక్షలో ఉన్నారు. ఆయన గతంలోనూ కొండగట్టు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఇవాళ కొండగట్టుకు పవన్ వచ్చిన నేపథ్యంలో, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కాగా, పవన్ రాకతో కొండగట్టులో కోలాహలం మిన్నంటింది. ఆలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అందరికీ అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భద్రాచలం-ఏటూరు నాగారం 4 లైన్ హైవేకు ప్రతిపాదనలు చేశాం : మంత్రి తుమ్మల



హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:
భద్రాచలం-ఏటూరు నాగారం 4 వరుసల హైవేకు ప్రతిపాదనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళు తున్నందున బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరినట్లు చెప్పారు.ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేకపోవడంతో రింగ్ రోడ్డు పక్కన పడిందన్నారు. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించిందన్నారు. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

# హెరిటేజ్ సిటీగా వరంగల్

(మొదటి పేజి తరువాయి)

వరంగల్ పర్యటనకు వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. చింతలపల్లి, సాయంపేట ఊకలులో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్నారు. ఇక్కడకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే లు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. టెక్స్‌టైల్స్ పార్కులోని ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఆయనతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, సీతక్క, కోమటి రెడ్డి వెంకట రెడ్డి తదితరులు కూడా మొక్కలు నాటారు. అనంతరం మరికొన్ని టెక్స్‌టైల్స్ పార్కులను సీఎం సందర్శించారు. అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిభిషన్‌ను ఆయన పరిశీలించారు. వరంగల్ సెంట్రల్ జైల్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)





సోనియాకు విధేయుడిగా గుర్తింపు పొందిన డీఎస్‌కు ప్రణబ్ ముఖర్జీ తదితర సీనియర్ నేతలతో కూడా సన్నిహిత సంబంధాలు ఉండేవి. 2013- 15 వరకూ శాసన మండలి సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగారు. రెండోసారీ ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో అసంతృప్తి చెంది 2018లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. 2016-22 మధ్య టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఆ సమయంలోనే పార్టీతో విభేదించి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. తండ్రి దూరమవడంపై కుమారుడు అర్వింద్ కన్నీటి పర్యంతమయ్యారు. "అన్నా అంటే నేనున్నానని.. ఏ ఆపదలో అయినా ఆదుకునే శీనన్న ఇక లేరు. నా తండ్రి, గురువు అన్నీ మా నాన్నే. పోరాడు, భయపడకు అని నేర్పింది ఆయనే. ప్రజలను ప్రేమించి, ప్రజల కొరకే జీవించు అని చెప్పేవారు. నాన్నా.. నువ్వు ఎప్పటికీ నాతోనే ఉంటావు. నాలోనే ఉంటావు" అని అర్వింద్ కన్నీరుమున్నీరయ్యారు.

# నీట్ ఎత్తేయండి..

## ప్రధాని మోదీ, 8 మంది సీఎంలకు స్టాలిన్ లేఖ

,జూన్ 29 ప్రజావినికిడి:
చెన్నై: వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష (నీట్) విధానాన్ని ఎత్తేయాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, రాహుల్ గాంధీతోపాటు ఎనిమిది రాష్ట్రాల సీఎంలకు ఆయన లేఖలు రాశారు. అలాగే నీట్ (%చీజుజు% ) నుంచి తమిళనాడును మినహాయించాలని పునరుద్ఘాటించారు. వృత్తిపరమైన కోర్సుల ఎంపిక ప్రక్రియ ప్రత్యేక ప్రవేశ పరీక్ష ద్వారా కాకుండా 12 వ తరగతి మార్కుల ద్వారా మాత్రమే ఉండాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. నీట్ అనేది విద్యార్థులపై అనవసరమైన అదనపు ఒత్తిడి అని ఆరోపించారు.కాగా, ఇటీవల నీట్ పరీక్షలో



జరిగిన అవకతవకలు తమిళనాడు వ్యతిరేకతను సమర్థిస్తున్నదని స్టాలిన్ తెలిపారు. 'ఈ ఎంపిక ప్రక్రియను తొలగించాల్సిన అవసరంపై ఇతర రాష్ట్రాలు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి' అని ప్రధానికి రాసిన లేఖలో ప్రస్తావించారు. నీట్ నుంచి తమిళనాడును మినహాయించాలని, 12వ తరగతి మార్కుల ఆధారంగా మెడికల్ అడ్మిషన్ల కోసం అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. రాష్ట్రపతి ఆమోదం కోసం ఈ బిల్లును పంపామని, ఇది పెండింగ్‌లో ఉందన్నారు.మరోవైపు నీట్ రద్దు కోసం అసెంబ్లీలలో ఇదే విధమైన తీర్మానాన్ని ఆమోదించడాన్ని పరిశీలించాలని ఎనిమిది రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ సూచించారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార?ండ్, పంజాబ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ సీఎంలకు ఈ మేరకు లేఖలు పంపారు. అలాగే నీట్ మినహాయింపు కోసం తమిళనాడు చేస్తున్న డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కూడా స్టాలిన్ లేఖ రాశారు.


# ఒక అంశంపై విచారిస్తే అందరినీ విచారించాలి

## జస్టిస్ నర్సింహారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లేఖ



హైదరాబాద్,జూన్ 29 జర్నలిస్టు జర్నీ న్యూస్:
విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుపుతున్న జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి శనివారం లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. 2003లో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడి ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడిందే కానీ నష్టం జరగలేదని వివరించారు.నాడు ఉన్న చట్టాలకు, నిబంధనలకు లోబడే భద్రాద్రి విద్యుత్ కేంద్రాన్ని సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించినట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్ఈఎల్ ముందుకు రావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నల్గొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.ఒక అంశంపై విచారణ జరిగినప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన వారందరినీ విచారించాలన్నారు. కానీ కొంతమందిని మాత్రమే విచారించి మీడియా సమావేశంలో మాట్లాడటం బాధాకరమన్నారు. ఇలా చేయడం ద్వారా, తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లే అవుతుందన్నారు.

# డ్వాక్రా సంఘాల చేతికి ఇక 'మీ సేవ'




హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న మీ సేవ కేంద్రాలకు అదనంగా అవసరమైన ప్రతి గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన మహిళా శక్తి క్యాంటీన్లకు అదనంగా మహిళా శక్తి మీ సేవ కేంద్రాలను ప్రారంభించనుంది. మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు వీటిని మంజూరు చేయనుంది. పలు పథకాలకు తోడుగా డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు ఆయా సంఘాలకు ఆర్థిక సాయం అందించి మరీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అర్హత ఉన్న డ్వాక్రా సంఘానికి రూ.2.50 లక్షల వరకు రుణం రూపంలో ఆర్థిక సాయం అందించి, ప్రభుత్వం తరపున వారధిగా సంఘం మహిళలు మీ సేవా కేంద్రాలను నడిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ ఏడాది ఆగస్టు 15 నాటికల్లా ఈ మహిళా మీ సేవ కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించాలని సంకల్పించింది. ప్రస్తుతం పట్టణ, నగర, మండల కేంద్రాలు, మరికొన్ని డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే మీ సేవ కేంద్రాలు పని చేస్తున్నాయి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవా కేంద్రాల సేవలు చాలా చోట్ల అందుబాటులో లేకపోవడం వల్ల ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవడంతో పాటు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు, కాలేజీ సీట్లకు దరఖాస్తు చేసుకోవడం వంటి వాటితో పాటు కరెంటు బిల్లులు, ఇతరత్రా అనేక చలాన్లు చెల్లింపులు వంటివన్నీ మీ సేవ కేంద్రాల ద్వారానే జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మీసేవా కేంద్రాలకు డిమాండ్ ఉంటుంది. ఇందుకు అనుగుణంగా మీ సేవ కేంద్రాలను డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తే మంచి ఫలితాలు ఉంటాయని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసి, వేగంగా వాటిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రారంభించేందుకు చక చకా పనులు జరుగుతున్నాయి.

మహిళలను ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉంచేలా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ కొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్ సేవలను ఆన్‌లైన్ ద్వారా మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. పట్టణాలు, నగరాల్లో మాత్రమే అందిస్తున్న ఈ సేవలను ఇకపై ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు తాజాగా నిర్ణయించి మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే డ్వాక్రా సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకుంటోంది. డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి ద్వారా రుణసాయం అందించి, ఆగస్టు 15 నాటికి మీ సేవ కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,525 మీ సేవ కేంద్రాలు ఉంటే వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. సుమారుగా 1500 మీ సేవ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. ఇవి కూడా ఎక్కువగా మండల కేంద్రాల్లోనే పని చేస్తున్నందున ఇప్పుడు ప్రధాన గ్రామాలు కూడళ్ల వద్ద డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఏర్పాట్లు చేస్తోంది.

తెలంగాణలో మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు ఉంటే 1,500 పంచాయతీ వరకు మాత్రమే గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు, చెల్లింపులు సహా 150కి పైగా ప్రభుత్వ సేవలు, 600కు పైగా ప్రైవేటు సేవల కోసం గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు పట్టణాలు, నగరాల్లోని మీ సేవ కేంద్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మహిళాశక్తి పథకం కింద మీసేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని విలేజ్ ఆర్గనైజేషన్స్ పేరిట మహిళా శక్తి మీసేవ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికార వర్గాల సమాచారం. స్త్రీనిధి ద్వారా మీ సేవ కేంద్రం ఏర్పాటుకు రూ.2.50 లక్షల రుణాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేయడమే కాకుండా అధికారుల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన సంస్థల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, బయోమెట్రిక్ సామాగ్రి, కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేస్తారు.

మీ సేవ కేంద్రాలను ప్రారంభించిన తర్వాత ఆయా డ్వాక్రా సంఘాలు తాము తీసుకున్న రుణాన్ని నెలనెలా కొంత మొత్తం చొప్పున తిరిగి చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలలు, రైతు వేదికలు, అంగన్వాడీ లేదా ఇతర ప్రభుత్వ భవనాలు ఉంటే వాటి ప్రాంగణాల్లో మీ సేవ కేంద్రానికి అనువుగా ఉన్న వసతిని మీ సేవ కేంద్రానికి కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. డ్వాక్రా సంఘాల్లో ఇంటర్ ఉత్తీర్ణులైన మహిళలను మీ సేవ ఆపరేటర్లుగా ఎంపిక చేసి కేంద్రం నిర్వహణ, సేవలకు సంబంధించి వారికి తగిన శిక్షణ ఇస్తారు. మీ సేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు పారదర్శకంగా ప్రజలకు సేవలను అందిస్తారు. మీ -సేవ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలను పరిశీలించి వాటి నిర్వహణకు పర్యవేక్షిస్తారు. దీంతో మహిళా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మరింత బలోపేతం అవుతారని ప్రభుత్వం భావిస్తోంది. అటు ప్రజలకు కూడా ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా అందుబాటులోకి వచ్చి ఎంతో ఉపయోపడతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.


# మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ మృతి పట్ల

## ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి



హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:
బీజేపీ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ హఠాన్మరణం చెందడం తెలిసిందే. గుండెపోటుతో ఆయన కన్నుమూశారు. రమేశ్ రాథోడ్ మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు... ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు.మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ అకాల మరణం వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ నుంచి ఆదిలాబాద్ ఎంపీగా, జడ్పీ చైర్మన్ గా, ఖానాపూర్ ఎమ్మెల్యేగా ఆయన విశేష సేవలు అందించారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఆయన మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు బాధాతప్త హృదయంతో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. ఇక, రమేశ్ రాథోడ్ హఠాన్మరణంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని నారా లోకేశ్ తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ, నివాళులు అర్పిస్తున్నానని వివరించారు. టీడీపీతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉందని, ఈ విషాద సమయంలో రమేశ్ రాథోడ్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. రమేశ్ రాథోడ్ రాజకీయ ప్రయాణం టీడీపీతోనే మొదలైంది. మొదట జడ్పీటీసీగా ప్రస్థానం ప్రారంభించిన రాథోడ్... ఆ తర్వాత 1999 నుంచి 2004 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన ఖానాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 2009లో ఆదిలాబాద్ ఎంపీగానూ విజయం సాధించారు. అంతకుముందు, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ గానూ వ్యవహరించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీ నుంచి బయటికి వచ్చి బీఆర్ఎస్ లో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన... కొన్నాళ్లకే రాజీనామా చేసి బీజేపీలో చేరారు. గత సంవత్సరం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఖానాపూర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

# పిసి ఘోష్ కమిషన్ గడువు పెంపు



హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:
కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలకు పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పిసి ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నెలతో పిసి ఘోష్ కమిషన్ గడువు పూర్తవుతుంది. కాగా విచారణ కొనసాగుతున్నందున గడువును ఆగస్టు 31 వరకు పొడగించారు.విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సిఈలు, ఇతర ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల ఆరంభంలో నిర్వహించిన విచారణ సందర్భంగా న్యాయమూర్తి పిసి. ఘోష్ ఆదేశించారు. దాంతో 60 మంది సీల్డు కవర్లలో గురువారం అఫిడవిట్లను దాఖలు చేసినట్లు తెలిసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 30 జూన్ 2024

# అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత





**ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్ 29:** చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామం లో దంతెల సదానందం వాళ్ళ తండ్రి,మరియు చకినారపు రాజు వాళ్ళ అమ్మ అనారోగ్యంతో చనిపోయినారు.చనిపోయిన కుటుంబాలను యూత్ కాంగ్రెస్ వాళ్లు,వాళ్లను పరామర్శించి,భరోసా కల్పించారు.వాళ్లకు పెద్దకర్మకు 25 కేజీల రైస్ బ్యాగ్ మరియు ఇంట్లోకి కిరాణా సామాన్లు అందించడం జరిగినది.ఇందులో చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బుర్ర కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు గజ్జల అంక గౌడ్,పీఎస్సీ చైర్మన్ చల్ల రాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పిల్లి మల్లీశ్వరి,గాలిపెల్లి తిరుపతి,దుర్గం లక్ష్మణ్,రాజేష్,రాజిరెడ్డి గట్టన్నా,ఎల్లయ్య,మధునయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకోవాలి..



ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్ 29,
చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా కనీస సౌకర్యాలు లేకుండా నడుస్తున్నటువంటి ఫెర్టిలైజర్ షాపుల పైన చర్యలు తీసుకోవాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ,కోటపల్లి మండలంలో విచ్చలవిడిగా ఒకొక్క ఊరికి మూడు నాలుగు ఎరువుల షాపులను ఏర్పాటు చేసుకొని ధనార్జనే ధ్యేయంగా చేసుకొని అధిక ధరలకు,విత్తనాలు,ఎరువులను అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ,ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నరు.ఇలాంటి వాటి పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునం లేని యెడల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని,వారు అన్నారు.

# అనునిత్యం ప్రజా సేవలో

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద..





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చేపడుదామన్నారు.

# పోలీసులకి పట్టుబడ్డ 74 లక్షల విలువ గల హెరాయిన్...

**ఒకరిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలింపు...**
**మరో ఇద్దరు ప్రస్తుతం పరారీలో... శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి వెల్లడి..**


**ప్రజావినికిడి,(శంషాబాద్):జూన్ 29,**
శంషాబాద్ పోలీసులు తనిఖీ చేస్తుండగా భారీ మొత్తంలో హెరాయిన్ పట్టుకున్నారు.సమాచారం మేరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రాజ్ కుమార్ వారి సిబ్బందితో కలిసి, క్లూస్ టీమ్ సిబ్బంది పంచులను తీసుకొని అంబా లాల్ సుతార్ తండ్రి దామా రామ్సుతార్,వయస్సు 54 ఫర్నిచర్ వ్యాపారం ప్రస్తుతం నివాసం ఉంటున్న కిషన్ గూడ ఊట్పల్లి గ్రామం శంషాబాద్ మండలం కి వెళ్ళి అతని ఇంటిలో తనిఖీ చేయగా అతని ఇంటిలో, నిషేధించబడిన మత్తుపదార్థాన్ని చట్టవిరుద్ధంగా కలిగి ఉండటం వినియోగిస్తున్నట్లు గమనించి అతని వద్ద నుండి దాదాపు 618 గ్రాముల దాదాపు 74 లక్షల విలువ గల నిషేదిత హెరాయిన్, మర్ఫైన్ స్వాధీనపరచుకొని మత్తు పదార్థాన్ని అంబాలాల్ రాజస్తాన్ రాష్ట్రనికి చెందిన మదన్ బిష్నోయి లోహవత్ పరస్ జీల వద్ద నుండి కొనుగోలు చేసి వాడుతున్నట్టుగా తెలిసింది.ఇద్దరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు.ఈ విషయంపై కేసు నమోదు చేసి అంబాలాల్ ని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించినారు.కేసు నమోదు




చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు.ఏవరైన నిషేదిత మత్తు పదార్థాలను వాడుతునట్లు లేదా సరఫరా చేస్తునట్లు తెలిసిన ప్రజలు పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

# సాయిచంద్ పాట వింటే కన్నీళ్లు ఆగవు

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**
**మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం**
**సాయి రజనీని కలుసుకున్న నవీన్ రెడ్డి,లక్ష్మి దంపతులు**
**హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సతీమణి లక్ష్మి పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సాయిచందర్ మరణాన్ని ఎవరూ ఊహించలేదని టిఆర్ఎస్ సైన్యంలో ఒక కుటుంబ సభ్యుడిగా, ప్రతి కుటుంబంలో ఒక సొంత తమ్ముడిలా ఎంతో అండదంగా ఉండేవారనీ నవీన్ రెడ్డి కొనియాడారు. ఈ రోజు సాయి భౌతికంగా మన మధ్యలో లేకపోవచ్చు కానీ తెలంగాణ ఉద్యమకారులు,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారు.అని నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. సాయి మాట,పాట ప్రవహించే నదిలా ఉండేదనీ ఆ గళం గలగలపారే నదిలా ఉప్పొంగేదనీ సాయి స్వరంలో నుంచి మాటలు,పాటలు ఎంతో అద్భుతంగా వచ్చేవని సాయి లేకుండా కేసీఆర్ సభ ఉండేది కాదని అంత గొప్పగా పార్టీలో కేసీఆర్‌కు దగ్గరయ్యారని నవీన్ రెడ్డి మీడియాకు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సహకార మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ మాట్లాడుతూ..కేసీఆర్ సాయిచంద్‌ను ఎంతో ప్రేమించేవారని ఉద్యమ సమయంలో ఏ పాట రాయాలన్నా సాయి కుడి భుజంగా కేసీఆర్‌కు ఉండేవారన్నారు. ఉద్యమాన్ని ముందుకు నపడంలో కేసీఆర్ అడుగులో అడుగు వేశారు సాయిచంద్. ఉద్యమంలో ఆయన త్యాగం వెలకట్టలేనిది అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో సాయి కృషి మరిచిపోలేనిదని బహిరంగ సభల్లో సాయి మాట్లాడుతుంటే.. రాతిబొమ్మల్లోనా కొలువైన శివుడా పాట పాడితే.. లక్షల మంది కళ్లల్లో నీళ్లు వచ్చేవని సాయి ఆ పాట పాడుతుంటే మేం కూడా వేదిక మీద కన్నీళ్లు పెట్టుకున్నాం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సాయి కృషిని ఎవరూ మరిచిపోరు. చట్టసభల్లో అడుగుపెట్టాలనే కల సాయికి ఉండేదని కేసీఆర్ ఆ అవకాశం ఇస్తారని చెప్పేవాడిని. కానీ దురదృష్టం సాయిని వెంటాడుతుందని ఊహించలేదని గొప్ప కళాకారుడు, నాయకుడిని బీఆర్ఎస్ కుటుంబం కోల్పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న ఎన్నికల సభల్లో సాయి లేని లోటు కనిపించిందని ప్రతి సభలో సాయిని గుర్తు, సాయి నిస్వార్థంగా పని చేశారనీ రాష్ట్రం ఏర్పాటు కావాలి.. నా జాతి బాగుపడాలని కష్టపడి పని చేశారని సాయి చనిపోయి ఏడాది అవుతుందంటే నమ్మలేకపోతున్నాం అని మనలో సాయి ఉన్నట్టే అనిపిస్తుందని వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ వెన్నుదన్నుగా ఉంటుందని ఏ ఆపద కష్టం వచ్చినా ఒక తోబుట్టువుగా సాయి రజినికి అందరం కలిసి అండగా ఉంటాం అని స్పష్టం చేశారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**భక్తులకు అన్నదానం చేసిన జైకిషన్ జవార్, సుశీల దంపతులు**







ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన పలబట్ల పాండురంగం, వెంకటమణి దంపతులు తమ 55వ పెళ్లిరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి 2500 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆ దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్, అర్చకులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ కు చెందిన జైకిషన్ జవార్,సుశీల దంపతులు వారి 50వ పెళ్లిరోజు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన జైకిషన్ జవార్, సుశీల దంపతులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పట్టణానికి చెందిన దర్శన్ 1000, హరిహరన్ కుమార్ 1000, రఘునందన్ రెడ్డి 500, మల్లారెడ్డి 500, సి.నర్సింలు 500 దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్,యంసాని నర్సింలు,అన్నారం రఘు గౌడ్,ఆశన్న గౌడ్, రాఘవేందర్ గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,రవీందర్ యాదవ్,రఘునందన్ రెడ్డి,లక్ష్మణ్,బచ్చన్న, కిషన్ నాయక్, రాఘవేందర్,సుప్ప నర్సింలు,శ్రీనివాస్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి,శంకర్ గౌడ్,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి: సబితా ఇంద్రారెడ్డి



నియోజకవర్గాల అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ అడిగినన్ని నిధులు ఇచ్చేవారని... రేవంత్ రెడ్డి కూడా కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో ఆమె పర్యటించారు. రోడ్ల పరిస్థితిపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యేకు స్థానికులు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శివారు మున్సిపాలిటీలలో వెలుస్తున్న కొత్త కాలనీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులను విడుదల చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లన్నీ గుంతలమయంగా మారాయన్నారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులన్నింటికీ మరమ్మతులు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.

# మానసిక రుగ్మతులకు సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతో ముఖ్యం

### సహజ యోగ నేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సోనాలి భట్టాచార్య..






ప్రజావినికిడి,(సరూర్ నగర్):
సంపూర్ణ ఎదుగుదలకు యోగ ఎంతో ముఖ్యం ముఖ్యమని సహజ యోగ నేషనల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సోనాలి భట్టాచార్య,సహజ యోగ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ లు అన్నారు. హైదరాబాద్ రియలైజేషన్ టూర్ పేరుతో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సహజ యోగ మహోత్సవ కార్యక్రమానికి సోనాలి భట్టాచార్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యోగ ఒక వ్యక్తిగత జీవనశక్తిని విశ్వంతో అనుసంధానం చేయడానికి ఉపయోగపడే సాధనమని అన్నారు. మనలో ఏకత్వం, పూర్ణత్వం అనుభూతి చెందినప్పుడు కూడా యోగా అని అనవచ్చుని తెలిపారు.యువత అంటేనే బోలెడు శక్తి అని యువత కూడా యోగాన్ని నేర్చుకుంటున్నారని తెలిపారు.ప్రపంచంలో ప్రభలంగా వ్యాప్తిస్తున్న ఆందోళన, అభద్రతాభావము, కుంగు బాటులు లాంటి సమస్యలు అయినా యోగా ద్వారా పరిష్కారం చేసుకొని ఆ సంపూర్ణ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు.యోగ మనందరి దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్,గడ్డం నవీన్,బాబు, నరేష్,నటులు,

మాజీ కోఆర్డినేటర్లు మల్లారెడ్డి,రామ్మోహన్ రావు,సుబ్బిరెడ్డి, కమిటీ మెంబర్స్ సుప్రజ,వినోద్, ప్రమోద్,సభ్యులు సునీల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో

# ఓ మహిళా దర్బార్...

### అరుణా రెడ్డి ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం...

### ఎంఈఓ డిఈఓ ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం...

### నాణ్యత లేమి భోజనంతో అస్వస్థతకు గురవుతున్న బాలలు..

### బిఆర్ఎస్ స్థానిక బాస్ అండదండలతో పెట్రేగిపోతున్న లేడి డాన్ లు..







ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ : నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో ఓ మహిళా దర్బార్ కొనసాగుతుంది.స్థానిక బిఆర్ఎస్ బాస్ అండదండలతో ఆమె ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విషయానికొస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి కుత్బుల్లాపూర్ విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో 2021 నుండి అరుణా రెడ్డి గ్రూపు మధ్యాహ్న భోజన పథకం కింద విధులు నిర్వర్థిస్తున్నారు.అయితే ఈ లేడి డాన్ లు భోజన పథకం భాధ్యత్తలు అప్పగించినప్పడి నుండి,వీరిపై తరుచూ పిర్యాదులు వస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. విద్యార్థులకు నాసిరకం భోజనం ఏర్పాటు చేస్తూ,ప్రభుత్వం నుండి స్కూల్ బాలలకు అందిస్తున్న సౌకర్యలను కొన్నింటిని అప్పనంగా మింగేస్తూ కిమ్మనకుండా విధులపై కొనసాగుతున్నారని కొందరు వాపోతున్నారు.ఈ తాతంగాన్ని అంతా స్కూల్ హెడ్ మాస్టర్,ఎంఈఓ,డిఈఓ కుమ్మకై నడిపిస్తున్నారని,విద్యార్థులకు చెందిన నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా,నాసిరకం భోజనం పెడుతూ చిన్నారుల జీవితాలతో చెలగాటం ఆడుతూ అక్రమ సంపాదనకు అలవాటు పడి విధులపై మొద్దునిద్ర పోతున్నారని కొందరు వాపోతున్నారు.ఇలా విద్యా శాఖలో ఉన్నత అధికారులుగా కొనసాగుతూ, పిర్యాదులపై మొద్దు నిద్ర పోవడం ఏంటని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిపై కలెక్టర్ కు పిర్యాదు చేయాలని వెంటనే వీరిని విధుల నుండి తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పోలీసులు ఇతరులను అగౌరవపరచొద్దు..

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..
### సౌత్ గ్లాస్ పరిశ్రమ ఘటనలో పోలీసుల తీరుపై అసంతృప్తి..
### షాద్ నగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కు లేఖ..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
నేను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ దళిత విభాగం అధ్యక్షునిగా మూడు ప్రాంతాలలో పర్యటించి బడుగుల భాదలు గమనించాను.. ఏదుటి వ్యక్తిని మానసికంగా అగౌరవ పరచరాదని పోలీసు శాఖలో మార్పు రావాలని కోరుతున్నాను అంటూ తీవ్ర అసంతృప్తితో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) కి లేఖ పంపుతున్నట్టు మీడియాకు తెలిపారు. నిన్న జరిగిన సంఘటనపై మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆవేదనకు గురయ్యారు.షాద్ నగర్ నియెజకవర్గం ఫరుఖ్ నగర్ మండలం చింతగూడేం గ్రామ పంచాయితి పరిధిలో “సౌత్ గ్లాస్ ప్రయివేట్ లిమిటెడ్” అద్దాల తయారి పరిశ్రమలో రియాక్టరు వేలినందున పలువురు కార్మికులు చనిపోయారని సమాచారం రావడంతో బక్కని నర్సింహులు స్వయంగా పరిశ్రమ పద్దకు వెళ్లడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు.ఆయన గమనించిన విషయం లేఖలో పేర్కొంటూ పరిశ్రమ అవరణలో ఒక శవం పడి ఉండడం చూశాను. లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలిసులు డి.సి.పి వస్తున్నారు.. ప్రస్తుతం లోపలికి వేళ్లడం కుదరదని తెలపగా నేను మరియు పత్రికల వారు గేటు సమీపంలో నిలబడి ఉండగా నందిగాం ఎస్ఐ గోపాలక్రిష్ణ ముందు బయటికి వేళ్లండి అని తెలుపగా అతను కలెక్టర్ వస్తున్నారు అన్నట్టు పేర్కొన్నారు. బయటకు పోండి అనగా నేను ఆయనని ఆయ్యా. మీము ఇక్కడ శాంతికి భగ్నం కలిగించలేదు.ఎందుకు బయటకు వేళ్లాలి? కారణం చెప్పాలని అడిగి చివరకు నేను బయటకు వేళ్లి పోయాను.నేను రాత్రి అక్కడ నుండి వేళ్లి పోయాననీ ఈ విషయం స్థానిక అదికారి ఏసిపి అయినందున మీకు సమయం ఉదయం 10:50 లకు పోన్ చేసి నమస్కారం ఏ.సి.పి పరిశ్రమలో ఎంతమంది చనిపోయారు అని అడగగా మీరు ఐదు (5) మంది బదులిచ్చారనీ, నేను తిరిగి సార్ బయట పది మంది అని అంటున్నారు అని అడుగగా మీరు ఒకవేళ అలాంటిది ఉంటే శవాలు ఉండాలి కదా అని అనగా నేను పరిశ్రమలో కార్మికుల వేతనాలు రిజిష్టరు చేసి ఉంచడం లేదని అనగా మీరు ఇండస్ట్రీ వారు చూసుకుంటారు అనగా నేను మీతో సమస్య గురించే తెలుపుతున్నాను అన్నట్టు ఇద్దరి మధ్య జరిగిన సమాధానం గురించి లేఖలో ప్రస్తావించారు.అనగా నేను పంచనామా చేస్తున్నాను సాయంత్రం అయితే ఒక గంట మాట్లాడుతాను అని ఎసిపి అన్నారనీ,నేను కాల్ చేసినప్పుడు మొదట్లోనే బిజీ గా ఉన్నాను అంటే నేను మాట్లాడే వాడిని కాదు క్షమించాలి..అని నేను రేండు పర్యాయాలు తెలుపగా నాతో వాగ్వాదం చేస్తున్నావని అవేశంతో ఫోన్ పెట్టేశారనీ లేఖలో అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇది పార్లమెంట్ సాంప్రధాయల మేరకు అవమానకరంగా భావిస్తున్నాను అని బక్కని నరసింహులు తన ఆవేదన పత్రంలో పేర్కొన్నారు.ఒక సబ్ ఇన్స్ స్పేక్టర్ బయటకు వెళ్లమంటే ఒక ఉన్నతాధికారి ఫోన్ పెట్టి అవమాన పరుస్తారనీ,ఒక మాజీ శాసన సభ్యుడు ఒక పార్టీ నాయకుని పరిస్థితి ఈ విదంగా ఉంటే సామాన్యుల బ్రతుకు ఏలా ఉంటుందోఉహించలేము అని లేఖలో పేర్కొన్నారు. తనకు గత అనుభవాలు జ్ఞాపకం వస్తున్నాయనీ 1972 సంవత్సరంలో మా గ్రామ పోలిస్ పటేలు పట్వారిలు కలిసి మా తండ్రిని చెట్టుకు కట్టేసీ కోట్టగా నేను విద్యార్థి దశలో నా కండ్లారా చూశాను.
తను నాయకుడిగా అయ్యాక ఉమ్మడి రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు దళిత విభాగంలో పనిచేశానని లేఖలో ప్రస్తావించారు. ఎదుటివారిని అగౌరవ పరచకూడదని ఈ సందర్భంగా లేఖలో ప్రస్తావించారు. మీడియాతో పాటు ఈ లేఖను సైబరాబాద్ కమిషనర్ కు పంపించారు.

## నాలుగేళ్ల చిన్నారి పైన

# అత్యాచారం..







ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
రంగారెడ్డి జిల్లా లోని ఎల్బీనగర్ సద్గురు కాలనీలో ఆదివారం రోజు ఈ సంఘటన జరిగింది పాప పేరు లిహిత తల్లి తండ్రి కందుల శ్రీనివాస్ అంజలి లా రెండో పాప విజయవాడ నుంచి శ్రీనివాస్ అన్న దగ్గరికి భార్య పిల్లలతో పని వెతకడానికి వచ్చాడు అతను వచ్చి నెల రోజులు మాత్రమే అంతలోనే పొట్ట కూటికోసం వచ్చిన దంపతులు విషాదగాథంలో ముంగి ఉన్నారు.ఆ దంపతులను ఈరోజు భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఫై మీద వారిని పరామర్శించారు.పాప ఏరియా హాస్పిటల్ నుంచి నిలిఫర్ హాస్పిటల్ కి తరలించారు వాళ్ల ఇంటి పక్కనే ఉన్న శ్రీకాంత్ అనే వ్యక్తి వయసు 30 మున్సిపల్ వర్కర్ ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఆ పాపని పిలిచి అత్యాచారం చేయడం జరిగింది తల్లి తండ్రి తెలుసుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు శ్రీకాంత్ను కఠినంగా శిక్షించాలి అని మహిళా సమైక్యగా వారికి అండగా ఉంటామని పరామర్శించి నాలుగేళ్ల చిన్నారి కోలుకోవాలని చెప్పి ఇలాంటి సంఘటనలు పునరావితం కాకుండా కఠినమైన చర్యలు కఠినమైన చట్టాలు ఉంటే కానీ ఇలాంటివి జరగకుండా ఉంటాయని చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలివారు అయినా ఇలాంటి కామాంధులు ఉన్నన్ని రోజులు ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయిందని శ్రీకాంత్ని వెంటనే ఉరితీయాలని లేదా ఎన్కౌంటర్ చేస్తే కానీ మిగతా వారికి భయం ఉంటుంది అరెస్టు చేసాము అని చెప్పిన పోలీసులు జైల్లో కూర్చోబెట్టి మేపడం కంటే ఎన్కౌంటర్ చేయడం మంచిది భారత జాతీయ మహిళా సమాఖ్య డిమాండ్ చేస్తుంది..

# రేవంత్‌రెడ్డి పర్యటనకు కాంగ్రెస్ ఎమ్మెల్యే డుమ్మా

**హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:**
సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వేళ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే తీరు హాట్ టాపిక్‌గా మారింది. రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులు అంతా హాజరై సీఎంను కలిశారు. అయితే ఏఐసీసీ మెంబర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రేవంత్ ఓరుగల్లు పర్యటనకు దూరంగా ఉన్నారు. టీపీసీసీ చీఫ్, సీఎం స్వయంగా జిల్లా పర్యటనకు వచ్చినప్పటికీ సొంత పార్టీ ఎమ్మెల్యే మాధవరెడ్డి మాత్రం వెళ్లి రేవంత్ రెడ్డిని కలవలేదు. వరంగల్ డెవలప్‌మెంట్ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశానికి కూడా మాధవరెడ్డి డుమ్మా కొట్టారు. రేవంత్ రెడ్డి పర్యటనకు సొంత పార్టీ ఎమ్మెల్యే డుమ్మా కొట్టడం అధికార పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. మాధవ రెడ్డి ఏదైనా అసంతృప్తితో సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారా..? లేక బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయారా అన్నది హస్తం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.టీపీసీసీ చీఫ్, సీఎం జిల్లా పర్యటనకు వస్తే సాధారణంగా ఎమ్మెల్యేలు కచ్చితంగా హాజరు అవుతారని, అసంతృప్తితోనే దొంతి రేవంత్ రెడ్డి సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డి టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే పార్టీ కార్యక్రమాలకు మాధవ రెడ్డి దూరంగా ఉంటున్నారని, ఈ నేపథ్యంలోనే రేవంత్ పర్యటనకు కూడా ఆయన హాజరు కాలేదని అధికార పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా సీఎం పర్యటనకు సొంత పార్టీ ఎమ్మెల్యే డుమ్మా కొట్టడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్‌లోని మెగా టెక్స్ టైల్ పార్కును సందర్శించారు. వనమహోత్సవంలో భాగంగా టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఓరుగల్లులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను పరిశీలించడంతో పాటు మహిళ శక్తి క్యాంటీన్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆ తర్వాత అధికారులతో భేటీ అయిన సీఎం వరంగల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు చేదు అనుభవం

**-కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీని అడ్డుకున్న కాంగ్రెస్ :బీఆర్ఎస్ హయాంలో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణ**

**-మాగంటి గోపీనాథ్‌తో కాంగ్రెస్ శ్రేణుల వాగ్వాదం :దీంతో చెక్కుల పంపిణీ చేయకుండానే వెనుదిరిగిన ఎమ్మెల్యే**

**హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:**
జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ కు శనివారం చేదు అనుభవం ఎదురైంది. ఖైరతాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీని కాంగ్రెస్ కార్పోరేటర్లు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో చెక్కుల పంపిణీ నిలిచిపోయింది.
ఈ రోజు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయాలని ఆయన భావించారు. అయితే, బీఆర్ఎస్ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను దుర్వినియోగం చేశారంటూ కాంగ్రెస్ కార్పోరేటర్లు బాబా ఫసియుద్దీన్, సీఎన్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు... ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోపీనాథ్‌తో వారికి తీవ్ర వాగ్వాదం జరిగింది. అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. దీంతో చెక్కులు పంపిణీ చేయకుండానే ఎమ్మెల్యే వెనుదిరిగారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఛాంపియన్ టీమిండియా

## భారత్‌దే టీ20 ప్రపంచకప్
## ఉత్కంఠభరిత ఫైనల్లో దక్షిణాఫ్రికాపై విజయం
## మెరిసిన కోహ్లి, అక్షర్, హార్దిక్, బుమ్రా, అర్ష్‌దీప్






**జూన్ 29 ప్రజావినికిడి:**
నిరాశ ఆవహించింది.. దుఃఖం తన్నుకొస్తోంది.. ఓటమి తప్పదన్న భావన మెలిపెడుతోంది. ఏడు నెలల కిందే వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన పరాభవం గుర్తొస్తుంటే బాధ రెట్టింపవుతోంది. టీవీల ముందు కూర్చున్న ప్రతి భారత అభిమానీ పరాభవానికి సిద్ధమైపోయాడు. నీళ్లు నిండిన కళ్లతో, బరువెక్కిన హృదయంతో! ఒక్కరంటే ఒక్కరైనా రోహిత్‌సేన కప్పు గెలుస్తుందని ఊహించి ఉండరు! ఎందుకంటే ఫైనల్లో గెలవడానికి దక్షిణాఫ్రికా చేయాల్సింది 24 బంతుల్లో 26 పరుగులే. అలాంటి స్థితిలో ఓ జట్టు ఓడిపోతుందని ఎవరైనా కలలోనైనా అనుకుంటారా! కానీ అద్భుతమే జరిగింది. ఓటమి కోరల్లో నుంచి నమ్మశక్యం కాని రీతిలో పుంజుకున్న టీమ్‌ఇండియా.. దక్షిణాఫ్రికా నుంచి విజయాన్ని లాగేసుకుంది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య ముగిసిన పోరులో 7 పరుగుల తేడాతో గెలిచి దేశాన్ని సంబరాల్లో ముంచెత్తింది. రెండొందల పరుగులు చేయొచ్చనుకున్న పిచ్‌పై మొదట భారత్ 7 వికెట్లకు 176 పరుగులే చేసింది. కోహ్లి (76), అక్షర్ (47) రాణించారు. ఛేదనలో హార్దిక్ (3/20), బుమ్రా (2/18), అర్ష్‌దీప్ (2/20) సూపర్ బౌలింగ్‌కు దక్షిణాఫ్రికా 8 వికెట్లకు 169 పరుగులే చేయగలిగింది. మ్యాచ్ మలుపు తిరిగిన తీరు నభూతో..!

151/4. ఛేదనలో 16 ఓవర్లకు దక్షిణాఫ్రికా స్కోరిది. ఒకవైపు విధ్వంసక షాట్లతో యథేచ్ఛగా విరుచుకుపడుతున్న క్లాసెన్. మరోవైపు ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన బౌలర్లు. డీలాపడ్డ ఫీల్డర్లు. వాళ్ల శరీర భాషలో అది స్పష్టం. కానీ చచ్చిపోయిన భారత్ ఆశలకు హార్దిక్ జీవం పోశాడు. 17వ ఓవర్లో ప్రమాదకర క్లాసెన్ (52)ను ఔట్ చేయడమే కాకుండా.. 4 పరుగులే ఇచ్చాడు. టీవీలు కట్టేద్దామని అభిమానులు చేతుల్లోకి తీసుకున్న రిమోట్లన్నీ యథాస్థానాల్లోకి వెళ్లిపోయాయి. అప్పుడొచ్చాడు ఆపద్బాంధవుడు బుమ్రా. తన ఆఖరి ఓవర్లో అదరహో అనిపించాడు. మిణుకు మిణుకుమంటున్న టీమ్‌ఇండియా ఆశలకు రెక్కలు తొడుగుతూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఓవర్లో రెండు పరుగులే ఇచ్చి యాన్సెన్‌ను ఔట్ చేసి తనకూ అవకాశముందని భారత్‌కు బలమైన నమ్మకం కలిగించాడు. ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగిపోయింది. ఆ తర్వాత బాధ్యత అర్ష్‌దీప్ (19వ ఓవర్) తీసుకున్నాడు. బుమ్రా నుంచి స్ఫూర్తి పొందాడో, ఎలాగైనా దేశాన్ని గెలపించాలని సంకల్పించుకున్నాడో.. శక్తులన్నీ కూడదీసుకుంటూ అత్యంత కట్టుదిట్టంగా, బ్యాటర్‌కు కాస్తయినా స్వేచ్ఛ ఇవ్వకుండా బంతులేశాడు. 0, 0, 1, 2, 1, 0.. ఇదీ అతడి వండర్ ఓవర్! ఒక్కసారిగా భారత్ ఫేవరెట్‌గా మారిపోయింది. ఉత్కంఠ ఊపేస్తుండగా భారాన్నంతా మోస్తూ, ఒత్తిడిని జయిస్తూ హార్దిక్ చిరకాలం గుర్తుండిపోయేలా బౌలింగ్ చేశాడు. ఇక్కడ సూర్య మరో హీరో. ఆఖరి ఓవర్ తొలి బంతికి అతడు అందుకున్న క్యాచ్‌కు మిల్లర్ నిష్క్రమించడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. సిక్స్ వెళ్లడం ఖాయమనుకున్న బంతిని బౌండరీ లైన్ వద్ద అతడు కళ్లు చెదిరే రీతిలో అందుకున్న తీరు అభిమానుల స్మృతిపథంలో చాన్నాళ్లు ఉండిపోతుంది. హార్దిక్ తర్వాతి బౌంతికి బౌండరీ ఇవ్వగా.. మూడు, నాలుగు బంతులకు బైలు వచ్చాయి. హార్దిక్ వైడ్ వేసినా.. ఆ వెంటనే రబాడను ఔట్ చేయడంతో భారత్ విజయం ఖాయమైపోయింది. ఆఖరి బంతి పడగానే భారత ఆటగాళ్లు, అభిమానుల సంబరాలు మిన్నంటాయి.

# సీఎం ని నిరుద్యోగులే దించుతరు

**హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:**
యూత్ డిక్లరేషన్ ప్రకారం తక్షణమే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
శనివారం ఉదయం నిరుద్యోగుల పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఓయూ విద్యార్థినేత మోతిలాల్ నాయక్ కు మద్దతుగా బీసీ జనసభ, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి, సేవలల్ సేనా, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య, ఓయూ జేఏసీ నాయకులతో కలిసి అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపం దగ్గర నిరసనకు దిగారు. నిరసనకు దిగిన వివిధ సంఘాల నాయకులను అరెస్ట్ చేసి, గోషామహల్ స్టేడియంకు తరలించారు పోలీసులు.
ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. ప్రాణాలకు తెగించి నిరుద్యోగుల కోసం గాంధీలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న ఓయూ విద్యార్థి మోతిలాల్ ప్రయాణానికి హాని జరిగితే..ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.రెండు లక్షల ఉద్యోగాల్ని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చెందారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మోతిలాల్ తీవ్ర అనారోగ్యం పాలు కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎమ్మెల్యేల కొనుగోలు పై ఉన్న శ్రద్ధ గిరిజన విద్యార్థి అయిన మోతిలాల్ నాయక్ ఆరోగ్యం పై సీఎం రేవంత్ రెడ్డికి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో టీ తాగించి డ్రామాలాడించి, నిరుద్యోగులు రెచ్చగొట్టి వారి ద్వారా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఈరోజు వారి నిర్లక్ష్యం చేయడం అత్యంత హేయమని



చర్యగా పేర్కొన్నారు. ఆరోజు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే.. జాబ్ కేలండర్ ఇచ్చి - 2 లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని మాట తపడాన్ని తీవ్రంగా విమర్శించారు. గ్రూప్-2లో 2,000, గ్రూప్-3లో 3,000 వరకు పోస్టులు పెంచాలని అన్నారు. అలాగే..గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 నిష్ప త్తిలో అభ్యర్థులను పిలవాలని కోరారు. డీఎస్సీ పోస్టులను 11 వేల నుంచి 25 వేలకు పెంచాలి అని - రూ.4,000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేసారు.
రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి..అధికారంలోకి వచ్చి దాదాపు 7 నెలలు కావస్తున్నా..నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని అన్నారు. ఇప్పటికీ మిగిలింది ఇక కేవలం 5 నెలలు మాత్రమేనని, ఈ ఐదు నెలల్లో మిగతా రెండు లక్షల ఉద్యోగాలని ఎట్లా భర్తీ చేస్తారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి, నిరుద్యోగుల యువకులను రేవంత్ రెడ్డి వంచిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరుద్యోగులే తగిన గుణపాఠం చెప్తారని రాజారాం యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన రిజర్వేషన్ సాధన సమితి, సేవలాల్ సేన అధ్యక్షులు సంజీవ నాయక్ మాట్లాడుతూ..గిరిజన విద్యార్థి అయిన మోతిలాల్ నాయక్ ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం అత్యంత విచారకరమని అన్నారు.
వెంటనే ఉద్యోగ ప్రకటన చేయాలని, రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మా ఆదివాసి బిడ్డ సీతక్కకు.. గిరిజన బిడ్డ మోతిలాల్ ను ఓదార్చే సమయం లేకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. మా బడుగు బలహీన వర్గాల బిడ్డలంటే ఈ ప్రభుత్వానికి ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షులు కొంపల్లి రాజు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ గారు బీసీ జన సభ రాష్ట్ర నాయకులు తొడంగి గోవర్ధన్ గారు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్ ముదిరాజు గారు శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదద్రి జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బాత్క అశోక్ యాదవ్,బోల్లు నరసింహ యాదవ్,రాజశేఖర్ యాదవ్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు .

## చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ : కేటీఆర్



**హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:**
చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలోవారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు కేటీఆర్.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాయిచంద్ మరణించి ఏడాది అవుతుందంటే ఎవరం నమ్మలేకపోతున్నాం. తన మాటతో, పాటతో అద్భుతమైన వాగ్దాటితో తెలంగాణ ప్రజలను ఉర్రూతలూగించిన అద్భుత కళాకారుడు సాయిచంద్. మన అందరి ఆప్తుడు.. చిరకాలం మా గుండెల్లో నిలచపోయే తమ్ముడు. భవిష్యత్‌లో సాయి కుటుంబం కోసం ఎల్లవేళలా పార్టీ తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటాం. ఆనాటి నుంచి నేటి వరకు ఎలా అండగా ఉన్నామో భవిష్యత్‌లో కూడా ఉంటాం. సాయి జ్ఞాపకార్థం పాటల సీడీలు, సంకలనాలు, పుస్తకాలు తీసుకొచ్చిన సోదరులకు అభినందనలు. తమ్ముడి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని కోరుకుంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## నేడు టీ హబ్‌లో 'సోషియా వుడ్ 2024' సదస్సు

### హాజరు కానున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్ 29 ప్రజావినికిడి:** సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌ల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషియా వుడ్ 2024 సమ్మిట్ నిర్వహించనున్నట్లు ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ రాచమల్లు తెలిపారు.ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో డాక్టర్ విజయ్ భాస్కర్‌తో కలసి కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%'%ఈ సమ్మిట్ యొక్క ఈ రెండవ ఎడిషన్‌లో 350 మంది టాప్-క్లాస్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, విశిష్ట అతిథులు ఉంటారని తెలిపారు.
ఈ ఈవెంట్‌గా డిజిటల్ కమ్యూనిటీలో ఒక మైలురాయిగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నేడు టీ హబ్, మార్వెల్, 5వ అంతస్తులో ఉ.9 నుండి సా. 6 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ రావు, ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఏడీజీపీ శిఖా గోయల్, డీఐజీ ప్రకాష్ రెడ్డి, ఫేమస్ యాంకర్ సుమ కనకల, యాక్టర్ విరాజ్ అశ్విన్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శివ, లిఖిత్ గౌడ్, భార్గవ్, గాయత్రి పాల్గొన్నారు.

# సిరిసిల్ల పోలీసుల వినూత్న ప్రయోగం..

**ఎస్పీ చొరవతో తగ్గిన ప్రమాదాలు**
**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎస్పీ అఖిల్ మహాజన్ చర్యలు**
**రోడ్లపై పలుచోట్ల త్రీడి యానిమేటెడ్ ఫొటోలు**
**ఆరునెలల్లో గణనీయంగా తగ్గిన ప్రమాదాలు**
**ఈ ఆలోచనా విధానాన్ని ప్రశంసిస్తున్న వాహనదారులు**




**సిరిసిల్ల,:జూన్ 29 ప్రజావినికిడి:**
జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణతో పాటు ప్రమాదాల నివారణకు ఎస్పీ అఖిల్ మహాజన్ చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి తద్వారా చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు సిరిసిల్ల జిల్లాలో రెండుచోట్ల ఏర్పాటు చేసిన త్రీడీ యానిమేటెడ్ ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధాన రహదారుల్లో ప్రమాదాల నివారణ, వాహనాల వేగం నియంత్రించేందుకు త్రీడీ యానిమేటెడ్ పెట్రో కార్, బ్లూ కోల్ట్ అధికారి ఫొటోను సిరిసిల్ల పట్టణంలోని రగుడుచౌరస్తా, బోయినపల్లి మండలం కొదురుపాక చౌరస్తాలో గత డిసెంబర్?లో ఏర్పాటు చేశారు.రహదారిపై వెళుతున్న ప్రయాణికులు దూరం నుంచి ఈ యానిమేటెడ్ ఫొటోలను చూస్తే అక్కడ నిజంగా పోలీస్ వాహనం పక్కన కానిస్టేబుల్ ఉన్నట్టుగా కనిపిస్తుంది. దీంతో వాహనదారుల తమ వేగానికి కళ్లెం వేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్?కు ముందు ఈ రెండు ప్రధాన చౌరస్తాల్లో 36 మేజర్ ప్రమాదాలు జరిగాయి. ఆరు నెలల్లో ఒక్క మేజర్ ప్రమాదం కూడా జరగలేదు. పోలీస్ బాస్ ప్రయోగంతో గణనీయంగా ప్రమాదాలు తగ్గాయి. ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం   తెలుగు దినపత్రిక



# నా డ్రీమ్ వేరే.. కల్కి బ్యూటీ



%అనుకున్నవన్నీ జరగవు. జరిగేవన్నీ ఊహించలేం. అయితే ఏది జరిగినా మన మంచికే అని పాజిటివ్‌గా తీసుకోవడంలోనే మానసిక ప్రశాంతత ఉంటుంది. సినిమా రంగం విషయానికి వస్తే చాలా మంది డాక్టర్ అవ్వాలని యాక్టర్ అయినవారూ, ఇంజినీర్ కావాలనుకున్న వారు నటులు, దర్శకులు, దర్శకులవ్వాలని ఆశించిన వారు నటులు అవుతుంటారు.నటి దిశాపటానీ ఈ కోవకు చెందిన నటేనట. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణిస్తున్న ఈ ఉత్తరాది బ్యూటీ తెలుగు తదితర దక్షిణాది భాషల్లోనూ నటించి ఇండియన్ నటిగా రాణిస్తున్నారు. తాజాగా కంగువ చిత్రంతో కోలీవుడ్‌లోకి ఎంటర్ అయ్యారు. గ్లామర్ క్వీన్‌గా ముద్రవేసుకున్న దిశా పటానీ.. కల్కి చిత్రంలో హీరోయిన్‌గా మెరిశారు. అలాగే వెల్ కమ్ టు ది జంగిల్ అనే హిందీ చిత్రంలో నాయకిగా నటిస్తున్నారు. కాగా ఈమె ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ తనకు ఉత్తరాది, దక్షణాది చిత్రాలన్న తారతమ్యాలు లేవని, అన్ని భాషా చిత్రాల్లోనూ నటించాలని కోరుకుంటున్నానని చెప్పారు.కల్కి చిత్రంలో నటిస్తున్నప్పుడు నటుడు ప్రభాస్ ఇంటి నుంచి భోజనం తెప్పించి, ఆయనే స్వయంగా వడ్డించేవారని చెప్పారు. కోలీవుడ్‌లో నటుడు సూర్య సరసన కంగువ చిత్రంలో నటించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సినిమాలతో పాటు వాణిజ్య ప్రకటనల్లోనూ నటిస్తున్నట్లు చెప్పారు. తన తండ్రి పోలీస్ అధికారి అని, తల్లి ఆరోగ్యశాఖలో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను నిర్వహించారని తెలిపారు. ఇక తన సహోదరి ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ అని, తనకు యుద్ధ విమాన పైలట్ కావాలని కోరుకున్నానని, అయితే ఆ కలను ఫలింపజేసుకోకుండా నటిగా మారానని చెప్పారు. ఇందుకోసం తాను డాన్స్, ఫైట్స్, జిమ్నాస్టిక్ కళలో శిక్షణ పొందినట్లు నటి దిశాపటానీ చెప్పారు.

# 'బచ్చల మల్లి'గా అల్లరి నరేశ్ ఫస్ట్ లుక్




అల్లరి నరేశ్ హీరోగా నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా 'బచ్చల మల్లి'.. ఈ సినిమాకు సంబంధించి హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేయగా మంచి స్పందన వచ్చింది. నరేశ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో నరేశ్ నాటు లుక్ లో అదరగొట్టాడు. ఈ నెల 30న టీజర్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ సినిమాకు సుబ్బు మంగదెవ్వి దర్శకత్వ బాధ్యతలు చూస్తున్నారు.
కాగా, ఈ ఏడాదిలో అల్లరి నరేశ్ నటించిన రెండు సినిమాలు ఇప్పటికే విడుదలయ్యాయి. హీరో నాగార్జున సినిమా 'నా సామిరంగ' లో అల్లరి నరేశ్ కీలక పాత్ర పోషించారు. ఇందులో ఆయన నటనకు మంచి మార్కులే వచ్చాయి. ఇక దీని తర్వాత 'ఆ ఒక్కటీ అడక్కు' అంటూ నరేశ్ హీరోగా వచ్చిన సినిమా పర్వాలేదనిపించింది. ఈ సినిమాల తర్వాత పక్కా మాస్ రోల్ తో సుబ్బు మంగదెవ్వి దర్శకత్వంలో వస్తున్న బచ్చల మల్లి సినిమాపై నరేశ్ అభిమానుల అంచనాలు పెరుగుతున్నాయి.

# ప్రధానికి వరలక్ష్మి పెళ్లి ఆహ్వానం!



నటి వరలక్ష్మి శరత్ కుమార్ నెల రోజులుగా పెళ్లి పనుల్లో బిజీ బిజీగా గడుపుతోన్న సంగతి తెలిసిందే. స్వయంగా తానే పెళ్లి కార్డులను పంపిణీ చేస్తోంది. ఇప్పటికే టాలీవుడ్ సెలబ్రిటీలందర్నీ కవర్ చేసింది. స్టార్ హీరోలు, డైరెక్టర్లు, నిర్మాతలు అందర్నీ కలిసి స్వయంగా కార్డులు అందజేసింది. తప్పకుండా రిసెప్షన్ కు రావాలని ఆహ్వానించింది. ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇంత వరకూ ఏ నటి కూడా ఇలా స్వయంగా హాజరై కార్డులు పంపిణీ చేసింది లేదు. అందులో టాలీవుడ్ లోనూ అందర్నీ కవర్ చేసి ఇవ్వడం అన్నది వరలక్ష్మి ప్రత్యేకతే అనే చెప్పాలి. మరోవైపు కుమార్తె కోసం తండ్రి శరత్ కుమార్ కూడా చెన్నైలో ఉండి తాను చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు. కోలీవుడ్ ఇండస్ట్రీని ఆయన కవర్ చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమైన వారందరికీ స్వయంగా ఆయనే వెడ్డింగ్ కార్డులు అందజేసారు. తాజాగా వరలక్ష్మి శరత్ కుమార్ కుటుంబ సభ్యులు ఏకంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీని కూడా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసారు. వధువు వరలక్ష్మి-వరుడు నికోలయ్ సచ్ దేవ్, శరత్ కుమార్, రాధిక నలుగురు మోదీని కలిసి కార్డు అందించారు. అయితే ప్రధాని అంత బిజీ షెడ్యూల్ లోనూ వాళ్లకు సమయం ఇవ్వడంతో కుటుంబ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేసారు. మోదీకి ధన్యవాదాలు తెలియజేసారు. మొత్తానికి వరలక్ష్మి పెళ్లి కార్డు చాలా రాష్ట్రాలకు చేరినట్లే కనిపిస్తుంది. వివాహం జులై 2న థాయ్ లాండ్ లో జరుగుతుంది. ఆవేడుకకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు హాజరవ్వనున్నారు. అటుపై సెలబ్రిటీలందరికీ కోసం చెన్నైలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేసారు. ఆ వేడుకకు టాలీవుడ్ సెలబ్రిటీలు హాజరయ్యే అవకాశం ఉంది.

# వివాదంలో మాధురిదీక్షిత్..

## బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న కంపెనీలకు ప్రమోషన్



ఓ కంపెనీకి చెందిన ప్రచార ఒప్పందం విషయంలో బాలీవుడ్ సీనియర్ నటి మాధురి దీక్షిత్ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. పాకిస్థాన్ సంతతికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త రెహన్ సిద్ధిఖీ ఆగస్ట్ నెలలో తన కంపెనీల ప్రమోషన్ కోసం టెక్సాస్‌లో భారీ ఈవెంట్‌ను నిర్వహించబోతున్నారు. ఈ కంపెనీకి ప్రచారకర్తగా వ్యవరిస్తున్న మాధురి దీక్షిత్ టెక్సాస్ ఈవెంట్‌కు హాజరుకానుందని తెలిసింది. అయితే రెహన్ సిద్ధిఖీకి పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం ఆయన నిర్వహించే సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది.ఈ నేపథ్యంలో మాధురిదీక్షిత్‌పై సోషల్‌మీడియా వేదికగా తీవ్ర విమర్శలొస్తున్నాయి. టెక్సాస్ ఈవెంట్‌కు సంబంధించిన ఓ పోస్టర్‌ను పొలిటికల్ కాలమిస్ట్ సునందా వశిష్ట్ తన సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. అందులో రెహన్ సిద్ధికీ, మాధురిదీక్షిత్ ఫొటోలున్నాయి.షేర్ చేసిన కొద్ది గంటల్లోనే ఈ ఫొటో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రెహన్ సిద్ధిఖీ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో తెలుసుకోకుండా మాధురిదీక్షిత్ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నదని, తక్షణమే ఆమె టెక్సాస్ ఈవెంట్‌ను నుంచి తప్పుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదం గురించి మాధురిదీక్షిత్ ఇంకా స్పందించాల్సి ఉంది.

# ప్రశాంత్ వర్మ..రవితేజ మాస్ కాంబినేషన్





హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న ప్రశాంత్ వర్మ నెక్స్ట్ జై హనుమాన్ టైటిల్ తో సీక్వెల్ చేయాలని అనుకున్నారు. అయితే ఎందుకనో సడెన్ గా ఈ ప్రాజెక్ట్ ని పక్కన పెట్టి రణవీర్ సింగ్ తో ఒక సూపర్ హీరో మూవీని స్టార్ట్ చేయాలని అనుకున్నాడు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అవుతుందని కూడా ప్రచారం జరిగింది. అంతలో క్రియేటివ్ డిఫరెన్స్ కారణంగా ఈ చిత్రం ఆగిపోయిందని ప్రశాంత్ వర్మ టీమ్ నుంచి క్లారిటీ వచ్చింది. దీనిపై రణవీర్ సింగ్ కూడా ఓపెన్ అయ్యారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రశాంత్ వర్మ మరో హీరోతో సినిమాని స్టార్ట్ చేయడానికి రెడీ అవుతున్నారంట. మాస్ మహారాజ్ రవితేజతో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయ్యిందని టాక్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాలో ఓ కోతికి రవితేజ వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఆ క్యారెక్టర్ మూవీలో చాలా కీలకంగా ఉంటుంది. ఈ క్యారెక్టర్ కి సంబందించిన బ్యాక్ స్టోరీతో ప్రశాంత్ వర్మ స్క్రిప్ట్ రెడీ చేసారంట. రవితేజకి కూడా స్క్రిప్ట్ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడంట. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగానే ఈ మూవీని చేయబోతున్నట్లు ప్రచారం నడుస్తోంది. త్వరలో ఈ సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉందంట. అసలు రవితేజ కోతిగా ఎందుకు మారాడు అనేది ఈ చిత్రంలో ఆసక్తికరంగా ప్రశాంత్ వర్మ చెప్పబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది అఫీషియల్ గా ఎనౌన్స్ అయ్యేంత వరకు తెలియదు. ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ఇండియన్ మైథాలజీ క్యారెక్టర్స్ బేస్ చేసుకొని సూపర్ హీరో సినిమాలు చేస్తానని ప్రకటించారు. అందులో భాగంగానే రవితేజతో సినిమాని కూడా ఎనౌన్స్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ మూవీ గురించి జరుగుతున్న ప్రచారంలో వాస్తవం ఎంత అనేది అఫీషియల్ గా ప్రకటించే వరకు తెలియదు. ఇదిలా ఉంటే మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో మిస్టర్ బచ్చన్ సినిమా చేస్తున్నారు. ఈ మూవీ ఈ ఏడాది ఆఖరులో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత మరికొంత మంది దర్శకులు లైన్ లో ఉన్నారు. అయితే ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ముందుగా సినిమాని సెట్స్ పైకి తీసుకొని వెళ్లే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613